నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
బుధవారం | 21 ఫిబ్రవరి 2024 పేజీలు 8

కోడుమూరులో
# ఫ్యాను తిరిగేనా..



- వాసనలేని 'మల్లె'పోగు మణిగాంధీ
- మాయమైన పరిగెల మురళీకృష్ణ
- జాడలేని జరదొడ్డి సుధాకర్
- తిరగని చక్రం.. సంధ్యా విక్రం...
- ఆదిమూలపుకు మద్ద(య్య)తేదీ...

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుండే కోడుమూరు నియోజకవర్గంలో తిరుగులేని పార్టీగా ఎదిగింది. ఇక్కడ జరిగిన రెండు మిగతా 2లో

టెక్నాలజీలో
## భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకు కృషి



వర్చువల్ గా కర్నూలు ట్రిపుల్ ఐటీ డీ ఎం ను ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ

- ఐఐఐటిడిఎమ్ కర్నూలును జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ



మాట్లాడుతున్న ట్రిపుల్ ఐటీ డీఎం సోమయాజులు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం కర్నూల్లోని జగన్నాథ గుట్ట మీద ఉన్న ఐఐఐటిడిఎమ్ కర్నూలును జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్పంతో భారతదేశాన్ని 2047వ సంవత్సరానికి ప్రపంచ అగ్రగామిగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం లోనే ప్రభుత్వ ఉద్యోగాలను మిషన్ మోడ్ లో భర్తీ చేస్తున్నామని తెలిపారు. టెక్నాలజీ సెక్టార్లో భారత్ ను వచ్చే దశాబ్దంలో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి ఐఐఐటిడిఎమ్ కర్నూలు ను కేంద్ర ప్రభుత్వం నిర్మించింది అని తెలిపారు. స్వాతంత్రానంతరం ఎన్నడూ లేనంతగా గత పది సంవత్సరాలలో కేంద్ర విశ్వవిద్యాలయాలు, సెంట్రల్ ఫండింగ్ ఇన్స్టిట్యూషన్ లు, నవోదయ పాఠశాలలు ఎక్కువగా నెలకొల్పామని చెప్పారు. సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ లో భాగంగా ఐఐఐటిడిఎమ్ కర్నూలు ఆంధ్రప్రదేశ్‌లో మిగతా 2లో

- పశ్చిమ ప్రాంతంలో వేధిస్తున్న తాగునీటి కష్టాలు...
- జె. జె. ఎం కింద లక్షలు ఖర్చు చేసినా తీరని దాహం...?
- నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం



నేషనల్ హైవేకి సంబంధించిన నమూనా

# సమస్యలపై గలమెత్తుతారా..?

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** వేసవి కాలానికి ముందే ఎండలు మండుతున్నాయి. జిల్లా పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్య ఇప్పటికే వేధిస్తోంది. ఈసారి వర్షాభావం వల్ల నీటి సమస్య మరింత జటిలమవు తుంది. తాగునీటి వనరులపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటే తప్ప సమస్య పరిష్కారం అయ్యేలా కనిపించడం లేదు. ప్రజా ప్రతినిదులు మాత్రం తమకేమీ పట్టనట్లు ఎన్నికల హడావిడిలో నిమగ్నమాయ్యారు. నేడు జరిగే జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో నైనా ప్రజా ప్రతినిధులు తాగునీటి సమస్యలపై గలమెత్తుతారా, తమకు ఈ కష్టాలు తీరేనా అని జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది వర్షా భావ పరిస్థితి వలన ఉమ్మడి కర్నూలు జిల్లాలో నీటి సమస్య పరిష్కరించేందుకు ముందస్తుగా అధికారులు చర్యలు చేపట్టారు. అయితే రాబోయే వేసవిలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో మంచినీరు అందించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో నీటి సరఫరా చేసేందుకు అధికారుల అంచనాలు ఫలించేలా కనిపించడం లేదు. ప్రజలు నీటి కష్టాల నుంచి గట్టెక్కగలరా అనేది సందేహంగా ఉన్నట్లు తెలుస్తుంది. మిగతా 7లో

నంద్యాల కమీషనర్
## బదిలీనా!
# బదిలీ వేటా!

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో:** నంద్యాల మున్సిపల్ గత కమీషనర్ సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయ్యారా! అధికార పార్టీ ఆయనపై బదిలీ వేటు వేసిందా! అన్న అంశాలు జిల్లా కేంద్రంలో దుమారాన్ని లేపుతున్నాయి. గడిచిన నాలుగు నెలల్లో నంద్యాల మున్సిపాలిటీలు ఏమి జరిగింది! అన్నది తీవ్ర చర్చనీయాంశంగా కనిపిస్తోంది. మున్సిపాలిటీలోని ఒక కాంట్రాక్టర్‌కు రూ.లక్షల్లో బిల్లులు చెల్లింపులు జరిగిపోయాయి. ప్రధానంగా మున్సిపల్ జనరల్ ఫండ్స్‌ను భారీగా నిధులను వినియోగించ డంపై అటు అధికార యంత్రాగాన్ని... ఇటు అధికార పార్టీని కలవరపెడుతోంది. మున్సిపల్ సమావేశానికి రాకుండానే బిల్లుల చెల్లింపులు జరిగిపోయింది. మున్సిపాలిటీ పరిధిలో అత్యవసరం పనులు కొంపముంచాయా! వంటి సశేష ప్రశ్నలకు మిగతా 6లో



నంద్యాల మున్సిపాలిటీ

- గడిచిన నాలుగు నెలల్లో ఏమి జరిగింది..?
- ఒక కాంట్రాక్టర్‌కు రూ.లక్షల్లో చెల్లింపులు
- భారీగా జనరల్ ఫండ్ నిధుల వినియోగం
- కౌన్సిల్‌కు రాకుండానే బిల్లుల చెల్లింపులు
- అత్యవసరం కొంపముంచిందా!



ఈనాడు కార్యాలయంను పరిశీలిస్తున్న ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు

సీఎం ప్రోద్బలంతోనే
## వైసీపీ నేతలు బరి తెగిస్తున్నారు

2లో

వైసీపీ కార్యకర్తల
## వీరంగం

- ఈనాడు కార్యాలయంపై దాడి
- నిరసన పేరుతో ధర్నా నిర్వహించి కార్యాలయంపై దాడి

6లో



నిరసన వ్యక్తం చేస్తున్న వైసీపీ నాయకులు

సూర్య



### సీఎం ప్రోద్బలంతోనే

## వైసీపీ నేతలు బరితెగిస్తున్నారు

- నిన్న రాప్తాడులో ఫోటో జర్నలిస్ట్.. నేడు కర్నూలు ఈనాడు కార్యాలయం పై దాడి దుర్మార్గం
- జర్నలిస్టులు, మీడియా కార్యాలయాల మీద దాడులపై జగన్ స్పందించాలి
- దాడి చేసిన వారిపై తక్షణమే హత్యాయత్నం కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి
- ఈనాడు కార్యాలయంను పరిశీలించిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జర్నలిస్టుల పైన, మీడియా కార్యాలయాలపైన జరుగుతున్న దాడులపై సీఎం జగన్మోహన్ రెడ్డి వెంటనే స్పందించాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు డిమాండ్ చేశారు. కర్నూల్ లో ఈనాడు ఆఫీస్ పై దాడిని తెలుసుకున్న ఆయన ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ.ఎన్. రాజు, శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి సుంకన్న, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి, జిల్లా సహాయ కార్యదర్శిలు శివ, అవినాష్, వెంకటేష్, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు స్నేహల్ తో కలసి ఈనాడు కార్యాలయాన్ని పరిశీలించారు. వైసీపీ నేతలు దాడిలో పగిలిన అద్దాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కాలంలో జర్నలిస్టుల పైన, మీడియా సంస్థల పైన రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయి అన్నారు. నిన్న రాప్తాడు సిద్ధం సభలో ఫోటో జర్నలిస్టు శ్రీకృష్ణ పైన దాడి చేసి తీవ్రంగా గాయపరిస్తే.. ఈరోజు కర్నూల్ లో ఈనాడు జిల్లా కార్యాలయం పైన దాడి చేసి ఆఫీస్ అద్దాలు ధ్వంసం చేయడం దుర్మార్గం అన్నారు. అలాగే అమరావతిలోన, ఉరవకొండ లోన జర్నలిస్టుల పైన దాడులు చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా జర్నలిస్టులపై దాడులు చేసి వారిపైనే అక్రమ కేసులు పెట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో వరుసగా ఇన్ని సంఘటనలు జరుగుతున్న సీఎం నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. సీఎం ప్రోత్సాహంతోనే ఈ దాడులు జరుగుతున్నట్టు తాము భావిస్తున్నామన్నారు. నేతల ప్రోత్సాహం లేనిదే జర్నలిస్టుల పైన దాడులు సాధ్యమా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సీఎం జగన్మోహన్ రెడ్డి నోరు తెరిచి తన వైఖరి ఏంటో తెలియజేయాలన్నారు. లేనిపక్షంలో ఈ దాడులన్నీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేయిస్తున్నారని అనుకోవాల్సి వస్తుందన్నారు. ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణ పైన, ఈనాడు కార్యాలయం పైన దాడి చేసిన వారి ఫోటోలు వీడియోలు ఉన్నాయని, వారిపై వెంటనే హత్యాయత్నం కేసులు నమోదు చేసి పోలీసులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### టెక్నాలజీలో భారత్‌ను అగ్రగామిగా

# నిలిపేందుకు కృషి



(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేశామని తెలిపారు. ఇలాంటి టెక్నాలజీ సంబంధించిన ఇన్స్టిట్యూషన్ వలన భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతూ వందే భారత్ లాంటి రైలును సొంత టెక్నాలజీ తో నిర్మించుకోగలుగుతు న్నామని తెలిపారు. గత పది సంవత్సరాలలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 12 వ స్థానం నుండి 5వ స్థానానికి ఎగబాకిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఆంజాద్ భాష పాల్గొని, అత్యంత వెనుకబడిపోయిన రాయలసీమ ప్రాంతానికి ఐఐఐటిడిఎమ్ కర్నూలు ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. దానితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం ఐఐఐటిడిఎమ్ కర్నూలు కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు లోక్ సభ మెంబర్ డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ తన పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఈ సంస్థ రావటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ఇన్స్టిట్యూషన్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్లో అగ్రగామిగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐఐఐటిడిఎమ్ కర్నూలు చైర్మన్ ప్రొఫెసర్ రంగనాథ్ మాట్లాడుతూ అతి త్వరలోనే ఇన్స్టిట్యూషన్ అగ్రగామిగా నిలబెట్టడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

ఐఐఐటిడిఎమ్ కర్నూలు డైరెక్టర్ ప్రొఫెసర్ డివిఎల్ఎన్ సోమయాజులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ క్యాంపస్ ను దేశానికి అంకితం చేయడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ శ్రీ గురుమూర్తి ఫ్యాకల్టీ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



పాల్గొన్న అతిధులు

# కోడుమూరులో ఫ్యాను తిరిగేనా..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లోనూ వైసిపి అభ్యర్థులు విజయదుందుబి మోగించారు. ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు ఫ్యాను గాలి వేగానికి తట్టుకోలేక కొట్టుకుపోయారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించి ముచ్చటగా మూడోసారి విజయపరంపర కొనసాగిస్తోందన్న ఆశలు వైసిపి అధిష్టానం పెట్టుకోయింది. అయితే ఇదంతా ఒకప్పటి మాట. ఇప్పుడు ఇక్కడ వైసిపి పార్టీ వర్గ, విభేదాలతో కొట్టుమిట్టాడుతోంది. ముచ్చటగా మూడోసారి ఫ్యాను గుర్తు విజయపరంపర కొనసాగు తోందని భావిస్తున్న సమయంలోనే ఇక్కడ ఫ్యాను తిరగకుండా పలు రిపేరీలతో మొండికేస్తోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఫ్యాను తిరగడానికి రెక్కలవే ప్రధానమైన పాత్ర. ఇలా వైసిపిలో మూడురెక్కలుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే మల్లెపోగు మణిగాంధి, మాజీ టిటిడి సభ్యులు పరిగెల మురళీకృష్ణ, ప్రస్తుత ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ వర్గాలు పార్టీ కార్యక్రమాలకు దూరమవడంతో ఇక్కడ ఫ్యానుకు రెక్కలు విరిగినట్లనిపిస్తోంది. 2014 ఎన్నికల్లో 52 వేల ఓట్ల మెజార్టీతో గెలిచి రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిల్చిన మణిగాంధి నేడు పార్టీలో వాసనలేని 'మల్లె'పోగు మణిగాంధి లా ఉండగా, నియోజకవర్గంలో బలమైన కార్యకర్తలను సంపాదించుకొన్న పరిగెల మురళీకృష్ణ పార్టీలో మాయంకాగా, పార్టీలో కూడా చైర్మెన్‌కు వ్యతిరేకంగా బలమైన వర్గాన్ని తయారు చేసుకున్న జరదొడ్డి సుధాకర్ జాడ కూడా ఎక్కడా కనిపించకపోవడంతో ఫ్యాను రెక్కలు ఒక్కొక్కటిగా విరిగిపోయినట్లుంది. ఈ ముగ్గురూ అనంతపురంలో జరిగిన సిద్ధం కార్యక్రమానికి డుమ్మాకొట్టారు. మూడు రెక్కల వర్గీయులందరూ ఏకమై ఇంఛార్జీకి వ్యతిరేకంగా ఒకేజట్టుకాగా ఏకమయ్యే అవకాశం ఉందని విశ్వసనీయవర్గాల సమాచారం. అంతేగాకుండా ఫ్యాను తిరిగాలంటే చక్రం(బేరింగ్) చాలా కీలకం. ఇప్పటివరకు జగన్ కోసం, పార్టీ కోసం అలుపెరగని కార్యకర్తలా పని చేసిన సంధ్యావిక్రం అనే చక్రం(బేరింగ్)కు నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉంది. దాదాపుగా 10 సంవత్సరాల నుండి జగనన్న సారథ్యంలో, హర్షన్న నాయకత్వంలో అంటూ వైసిపి జెండాను భుజాన మోసిన సంధ్యావిక్రం కూడా పార్టీ కార్యక్రమాలకు అంటీఅంటనట్లుగా ఉండడంతో రానున్న ఎన్నికల్లో ఇక్కడ ఫ్యాను బేరింగ్‌ను కూడా కోల్పోయి తిరగనని మొరాయిస్తోందని పలువురు వాపోతున్నారు. సంధ్యావిక్రం అనే చక్రం కూడా సిద్ధం సభకు గైర్హాజరైంది. అంతేగాకుండా నియోజకవర్గం ఇంఛార్జీ ఆదిమూలపు సతీష్‌కు వైసిపి రాష్ట్ర నాయకులు సిహెచ్ మద్దయ్య మద్దత్తు లభించడం లేదు. నియోజకవర్గంలో బలమైన బంధు బలగం, మిత్రుల అండదండలున్న, కార్యకర్తలున్న మద్దయ్య మద్దత్తు లభంచకపోవడంతో ఇక్కడ ఫ్యానుకు పవర్ అందించాల్సిన కేబుల్(వైండింగ్) కూడా పాడైనట్లు ఉంది. ఇంఛార్జీ పిలువకపోయినా తమ ప్రియతమ నాయకుడు వైయస్ జగన్ మీదగల అభిమానంతోనే మద్దయ్య సిద్ధం సభకు వెళ్లినట్లు సమాచారం. ఇంఛార్జీ వైసిపి నాయకులను, ఆశావాహులను కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గానికి ఏ మాత్రం పరిచయం లేని నూతన ఇంఛార్జీ నియామకం వల్ల రానున్న ఎన్నికల్లో ఇక్కడ వైసిపి (భవిష్యత్తు)రాతపై గీతాశ్రీ సందేహాన్ని వ్యక్త పరుస్తున్నారు. టికెట్ ఆశించిన గీతాశ్రీ రానున్న ఎన్నికల్లో ఇంఛార్జీ అభ్యర్థి అయితే ఫ్యానురాత కష్టమేనన్న మీమాంసతోనే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొవడం లేదంటున్నారు. మార్పులు చేర్పులు జరిగితే అధిష్టానం తప్పకుండా తనకు అవకాశం ఇస్తుందన్న ధీమాతో గీతాశ్రీ ఉన్నారు. ఇంఛార్జీ పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదని, ఎవరినీ కలుపుకొని వెళ్లడం లేదని, ఒంటెద్దు పోకడలతో పార్టీని నాశనం చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. అయితే ఫ్యానును వేలాడదీసే కొక్కంలా, ఇనుపకడ్డీగా ఇంఛార్జీ ఆదిమూలపు సతీష్, ఒకే పవర్ సెంటర్‌గా కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిలు ఉన్నప్పటికీ 2024 ఎన్నికల్లో వైసిపి ఫ్యానుకు రెక్కలు లేక, బేరింగ్ లేక, వైండింగ్ పాడైపోయి తిరగలేనని మొరాయిస్తోందేమోనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గ్రూపు తగాదాలు, వర్గవిభేదాల కారణంగా ఇక్కడ వైసిపి పార్టీ ఫ్యాను గుర్తు మూడోసారి తిరిగేనా అన్న అనుమానాలు వైసిపి కార్యకర్తల్లో బలంగా నాటుకుపోయాయి. నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా ఆదిమూలపు సతీష్‌ను అధిష్టానం నియమించకమునుపే ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్, కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి గ్రూపుల మధ్య విభేదాలు తీవ్రంగా ఉండేవి. నియోజకవర్గపు ఇన్‌ఛార్జీలనే 2024 ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలుస్తారన్న సంకేతాలు ఉండడంతో అధిష్టానం నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసిన వారినే కాదని, ఇక్కడ జెండా మోసినవారిని కాదని ఆదిమూలపు సతీష్‌ను ఇన్‌ఛార్జీగా నియమించడంతో ఆశావాహులందరూ అలకపాన్పు ఎక్కారు. ఆదిమూలపు వర్గవిభేదాలకు తావులేకుండా అందరినీ కలుపుకొని పోవడంలేదనే విమర్శలున్నాయి. ఈ విభేదాలు టిడిపికి కలిసివచ్చే అవకాశం ఉంది. రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రజల్లో పలుకుబడిగల అభ్యర్థికి కేటాయిస్తే వైసిపి విభేదాలు విజయ సోపానాలుగా నిలుస్తాయని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇన్‌ఛార్జీ, కూడా చైర్మన్ పవర్‌సెంటర్‌గా ఉన్నప్పటికీ సార్వత్రిక ఎన్నికల్లో ఇక్కడ ఫ్యాను తిరగకుండా మొండికేయడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వర్గవిభేదాలతో చిన్నాభిన్నమైన వైసిపి పార్టీ అధిష్టానం ఫ్యానుకు సామాగ్రినంతా సమకూర్చి రిపేరుచేసి రానున్న ఎన్నికల నాటికి జెట్‌స్పీడుతో తిరిగేలా సిద్ధం చేస్తారని ఆశిద్దాం.



సంధ్యావిక్రం



కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి



మణిగాంధి



మురళీకృష్ణ



మద్దయ్య

## హెచ్. మురువణీ గ్రామంలో మూడు గడ్డివాములు దగ్ధం..

**రూ1.50 లక్షలు ఆస్తి నష్టం..**


గడ్డివాములను ఆర్పుతున్న దృశ్యం

**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధి లోనిహెచ్.మురువణీ గ్రామానికి సమీపంలో ఉన్న దస్తగిరి తాతద ర్గా వద్ద మూడు గడివాములకు మంగళవారం గుర్తు తెలియని దుండగులు నిప్పుపెట్టడంతో అవిపూర్తిగా కాలిపోయి దాదాపు రూ1. 50 లక్షల వరకు ఆస్తినష్ట ం జరిగిందని బాధితులు బోయ గుంటెప్ప. మజ్జిగ హనుమంతు మంగళవారం విలేకరులకు తెలిపారు. అయితే పెద్ద ఎత్తు న మంటలు చెలరేగడంతో స్థానిక ప్రజలు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నంచగా మంటలు అదుపులోకి రాకపోవడంతో వెంటనే స్థానికులు ఎమ్మిగనూరు లోని ఫైరింజన్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



**పెద్దకడుబూర, మేజర్న్యూస్ :** పెద్దకడుబూరుమండల పరిధిలో ని చిన్నతుంభళం గ్రామానిక చెందిన యల్లప్ప వయస్సు (44). అనే రైతు అప్పుల బాధతాళలేక పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మహేష్ కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. మృతుడు తనకున్న ఒక ఎకరం పొలంతో పాటు ఐదారుఎకరాలు పోలంను కౌలుకు తీసుకుని సాగు చేసేవాడని అయితే గతకొన్నేళ్ళు గా దిగుబడిరాక అప్పులఊబిలో కూరుకుపోయినట్లు ఆయ న వెల్లడించారు. వ్యవసాయాసాగులో పూర్తిగా నష్టపోయి సుమారుగా పదిలక్షలు రూపాయలు వరకు అప్పులు కావ డంతో మనస్థాపానికి గురై ఈనెల17వతేదిన పురుగుల మందుతాగి అపస్మారక స్థితిలో పడివుండగా అతని కుటుంబ సభ్యులు వెంటనే ఆదోని ఓప్రవేటు ఆస్పత్రిలో చికిత్సనిమిత్తం చేర్పించడం జరిగిందని ఆయన చెప్పారు. యల్లప్ప పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు రెఫర్ చేశారని అయితే కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతు కోలుకోలేక మంగళవారం మృతి చెంది నట్లు మృతినికి భార్య. ఒక కుమారుడు. ఒక కూమార్తె ఉన్నట్లు ఆయన తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నాని నోరు అదుపులో పెట్టుకో .. కాకరవాడ వెంకటస్వామి


సమావేశంలో మాట్లాడుతున్న చిన్న వెంకటస్వామి

**పాములపాడు మేజర్ న్యూస్ :** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పాత్రికేయునిపై దాడి కి పాల్పడిందే కాకుండా రెచ్చగొట్టే వ్యా ఖ్యలు చేస్తే ఖబర్దార్ అని నందికొ ట్కూరు టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి గుడి వాడ శాసనసభ్యుడు కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకోకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిం చారు. పాత్రికేయ వృత్తిలో ఉంటూ వాళ్ళు అహర్నిశలు పనిచేస్తున్న విలేకరిపై దాడి చేయ డం సిగ్గుచేటు అని అన్నారు మంగళవారం ఎర్రగుడూరు గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి వైసిపి అధికారంలో జరిగిన అభివృద్ధికి బహిరంగ చర్చలకు సిద్ధమా అని ప్రశ్నించారు నిర్వహించిన సభలో లాండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని వైసీపీ కార్యకర్తలు మద్యం సేవించి గుండాల ప్రవర్తి స్తున్న స్థానికంగా ఉన్న పోలీసులు వాటిని అడ్డుకోవడంలో విఫలమయ్యారని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో ఉన్నం రాము చౌదరి పుల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి శివారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పై అప్రమత్తంగా ఉండండి..

**డోన్ టిడిపి యువ నాయకుడు ధర్మారం గౌతమ్ రెడ్డి..**

**డోన్,మేజర్ న్యూస్ :**




ఓటరు జాబితా పై క్లస్టర్, యూనిట్, బూతు ఇన్చార్జులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని డోన్ టిడిపి యువ నాయకుడు ధర్మారం గౌతమ్ రెడ్డి సూచించారు. డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు డోన్ పట్టణ టిడిపి క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులతో ఓటర్ లిస్టు వెరిఫికేషన్ అంశం పై మంగళవారం డోన్ పట్టణ టిడిపి కార్యాలయం నందు పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి , రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితాలోని మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ నమోదు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అజిజ్ అహ్మద్, కేబుల్ కిరణ్, అలీబాబా, డిష్ వలి ,శేఖర్ గౌడ్, బోయ వీరాంజి, నాగేంద్ర, కేబుల్ మురళి, బి.ఎడ్ భాష, గంధం చరణ్ ,శేక్ష ,కొండపేట హరి ,సుధా, కబీర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామీణ ప్రజలకు ఆరోగ్యం

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని గొడిగనూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం మంగళ వారం జరిగింది. ఈ జగనన్న ఆరోగ్య సుర క్ష కార్యక్రమంలో ఆలమూరు క్లస్టర్ వైద్యా ధికారి డాక్టర్ సుల్తానా, శాంతిరాం జనరల్ హాస్పిటల్, చిన్నపిల్లలు, గర్భవతుల స్త్రీల వ్యాధి నిపుణురాలు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ వర్షిని వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ వైకాపా నాయకులు ఆ గ్రామ ఎంపిటిసి పత్తి నారాయణ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ప్రతి గ్రామంలో ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలని గ్రామీణ ప్రాంతాల్లో నే ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను పెట్టడం హర్షదాయకమన్నారు. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గ్రామానికి వచ్చి వైద్య పరీ క్షలు నిర్వహించి కావాల్సిన వైద్య పరీక్షలు చేసి ఉచితంగానే మందులు ఇవ్వడం జరు గుతుంది అన్నారు. ఈ వైద్య పరీక్షల్లో304 వైద్య పరీక్షలు చేయడం జరిగింది అన్నారు. 161 పురుషులు కాగా 143 స్త్రీలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు 32 మందికి కంటి పరీక్షలు చేయగా మరో 42 మందికి వివిధ ల్యాబ్ టెస్టులు నిర్వహించి సంబంధి త వ్యాధులకు చికిత్సలు చేశారు. మరో ఇద్దరిని మెరుగైన చికిత్సల నిమిత్తం వివిధ ఆస్పత్రులకు తరలించడం జరిగింది. ఏడు మంది స్కూల్ విద్యార్థులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి పోషకాహారాలు తక్కువ ఉన్నందున వారికి పౌష్టికాహారం


రోగులను పరిశీలిస్తున్న చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వర్షిని

సంబంధించిన వాటినందించాలని సూచిం చారు. వైద్య పరీక్షల్లో ఎంపీడీవో సూర్యనా రాయణ రెడ్డి, సర్పంచ్ చీపాటి సంజీవరా యుడు, గ్రామ కార్యదర్శి దస్తగిరి, నాను బాల సంజీవ రాయుడు, రమేష్ ఎంపీహె చ్వో వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, బాల స్వామి, ఫార్మసిస్టు నరసింహులు, ఆరోగ్య కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్లే నూతన ప్రభుత్వానికి వారధి ..మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి




**పాములపాడు, మేజర్ న్యూస్ :** వాలంటరీలే నూతన ప్రభుత్వానికి వారదులు అని అన్నారు పాములపాడు వైసిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నందు మంగళవారం ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను సేవ వజ్ర, సేవా రత్న, సేవా మిత్రాలతో సన్మానించే వాలంటీర్లకు వంద నం కార్యక్రమం ఎంపీడీవో సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు వాలంటీర్లకు నగదు బహుమతులను అందజేయడంతోపాటు, దృశ్యాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా చేపట్టినటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మన రాష్ట్రంలో చేపట్టి ప్రజాదరణ పొందారన్నారు. కనివిని ఎరుగని రీతిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేపట్టి ఈ పథకాలను గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా మరియు వాలంటీర్ల ద్వారా ప్రజల ఇంటి వద్దకే చేరవేసే విధంగా ప్రణాళికా బద్ధంగా అమలుపరుస్తున్నారన్నారు. ఆనాడు ఏమైతే హామీలు ఇచ్చా రో వాటిని అమలుపరుస్తూ ప్రజా నాయకుడిగా వెలుగొందుతున్నా రు. ప్రజలకు ఏమి అవసరం వచ్చినా ముందుగా గుర్తొచ్చేది వాలం టీర్లేనని, అంతటి ప్రాముఖ్యతను జగన్మోహన్ రెడ్డి మీకు కల్పించార న్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వాలంటీర్లకు అవార్డులను వరుసగా నాలుగవ ఏడాది వాలంటీర్లకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ విధమైనటువంటి ప్రోత్సాహాన్ని అందజేస్తున్న జగనన్న చేపట్టబోయే ప్రతి కార్యక్రమం కూడా ప్రజల చెంతకు చేరవేయడంలో మరింత చురుకుగా పని చేయాలని తెలుపుతూ వాలంటీర్ల తరపున జగన్మో హన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఓ విమలమ్మ,సర్పంచులు పాములపాడు మేకల భాగ్యమ్మ, మిట్ట కందల చింతల నారాయణ, ఇస్కాల మౌలాలి, తుమ్మలూరు వరప్రసాద్, ఎంపీటీసీలు ముర్తుజాబి,రమాదేవి దుర్గాబాయి, కో ఆప్షన్ నెంబర్ ముర్తుజావలి, వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ విజయసింహారెడ్డి, మధుసూదన్ రావు ,బాలీశ్వర్ రెడ్డి, జబ్బర్, రాజశేఖర్, మాలిక్, వెంకటేశ్వర్ రెడ్డి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వాల యోజన పథకం డొల్ల - పథకానికి తూట్లు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకం డొల్ల పథకమని, ఆ పథకానికి తూట్లు పొడుస్తున్నారని కాంగ్రెస్పార్టీ ఇంచార్జీ నీలకంఠప్ప పేర్కొన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ, నిరుపేదలకు గ్యాస్ స్టౌ, సిలిండర్ ఉచితంగా అందజేసేందుకు తెచ్చిన పథకం ఆచరణలో నాసిరకంగా డొల్ల పథకంగా కనిపిస్తుందన్నా రు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ఏజెన్సీలు మాత్రం ఒక్కొక్క గ్యాస్ కనెక్షన్ దరఖాస్తు రూపంలో రూ.400 నుంచి 600దాక వసూలు చేసుకుం టూ, పథకానికి తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. గ్యాస్ స్టౌ నాసి రకంగా ఉండడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అధి కారులను హెచ్చరించారు. ఉజ్వల పథకం కింద గ్యాస్ స్టౌలు రెగ్యూలేట ర్లు బ్రాండెడ్ కంపెనీ ద్వారా మంచి స్టౌలను అందజేసేలా చూడాలని


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఇంచార్జీ

అధికారులను కోరారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, పార్టీ సీనియర్నాయకులు సాయినాథ్, ఆదోని ఎస్టీసెల్ అధ్యక్షుడు సుంకన్న, రామన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మంచి వర్షాలు పడి..మంచి పంటలు పండాలంటే వైసీపీని గెలిపించుకోవాలి

**-సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్లే కీలకం**

**- ప్రభుత్వ సేవలను ప్రజలకు అందజేయడంలో కీలకపాత్ర**

**గడివేముల, మేజర్న్యూస్ :** రాష్ట్రంలో మంచి వర్షాలు పడి మంచి పం టలు పండాలంటే వైయస్సార్ సిపి పార్టిని గెలిపించుకోవాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి అన్నారు. గ్రామ వాలంటరీల సేవలకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి మంగళవారం నాడు ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి హజరయ్యారు. గడివేముల మండలంలో మొత్తం 196 మంది వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో 189 మందికి సేవామిత్ర, అయిదుగురికి సేవారత్న, ఇద్దరికి సేవావజ్ర పురస్కారాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా వాలంటీర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి మాట్లాడుతూ కరోనా కాలంలో దేశం మొత్తం ఇబ్బంది పడుతుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాలంటీర్వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత చేరువలో సేవ లు అందించి కరోనా నుంచి బయటపడిన రాష్ట్రంగా అభివర్ణించారు. గత ప్రభుత్వ హయాంలో వృద్ధులు, వికలాంగులు ఫించన్ తీసుకోవాలంటే రోజుల తరబడి క్యూలో నిలబడే పరిస్థితి ఉండేదని ఈ ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతినెల 1వ తేది ఉదయం 6 గంటలకే వాలంటరీలు ఫించన్ అందజేస్తున్నారన్నారు. ఏ సంక్షేమ పథకాలు అయిన 50 కుటుంబాలకు అందజేసిన ఘనత వాలంటీర్లకే దక్కుతుందన్నారు. టి.డి.పి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా ఫించన్ పొందాలంటే డబ్బులు ఇచ్చే పరిస్థితి ఉండేదని ఈ ప్రభుత్వంలో ఎటువంటి పార్శియాలిటీ లేకుండా అర్హత ఉన్న అందరికి వాలంటీర్ల ద్వారా సంక్షేమపథకాలు అందజేస్తున్నారన్నారు. గత ప్రభు త్వ పాలనలో, వై.సి.పీ. పరిపాలనలో మధ్య వత్యాసాన్ని తమకు కేటా యించిన కుటుంబాలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసీ ఆర్.బి. చంద్రశేఖర్రెడ్డి, ఎం.పీ.పీ నాగమద్దమ్మ, ఎం.పీ.డీఓ శివరాంరెడ్డి, గడివేముల ఉపసర్పంచ్ బాలచెన్ని, ఎం.పి.టీ.సి. వంగాల మహేశ్వరరెడ్డి, వై.సీ.పీ నాయకులు విడుదూరి నాగేశ్వరరెడ్డి, ఆర్.ఐ. సంజీవరెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, వెంకటకృష్ణారెడ్డి, ఆనందరెడ్డి, పోగుల చంద్రశేఖరరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీకాంత్రెడ్డి, ఆర్.బి.కె. ఛైర్మెన్ పుల్లయ్య, రఘూమాధవరెడ్డి, మేఘనాథ్రెడ్డి, వైఎస్.ఎం.పీ.పీ కాలునాయక్, కృష్ణారెడ్డి, బండపల్లి రమేష్, పోతిరెడ్డి పరమేశ్వరరెడ్డి, కొరప్రోలూరు సుబ్బారెడ్డి, గడిగరేవుల హుశేన్బాష, వుండుట్ల రవీంద్రారెడ్డి, అన్ని గ్రామాల వై.సీ.పీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## భూమా జగద్విఖ్యాత్ సమక్షంలో వైకాపా నుండి టిడిపిలోకి చేరిక


కండువా కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలంలోని హరివరం గ్రామం లో మంగళవారం తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్‌ల ఆధ్వర్యంలో వైకాపా నుండి తెదేపాలోకి చేరారు.రామ సుబ్బారెడ్డి, పల్లె వెంకట శివారెడ్డి, అంబటి నారాయణరెడ్డి, పాతర్ల నరేష్, కాకర్ల ప్రసాద్, కాకర్ల మాధవ్ లతోపాటు 40 కుటుంబాల వారు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. వారికి భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్‌లు తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట్ల వాసు, భూమా బ్రహ్మానంద రెడ్డి, అనంత విద్యాసంస్థల అధినేత రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయపాడు తేళ్లపురి గ్రామాలకు త్రాగునీటి వసతి సౌకర్యం..


బోరుకు పూజలు చేస్తున్న నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవి

**నంద్యాలటౌన్,మేజర్ న్యూస్:** నంద్యాల నియోజకవర్గంలోని రాయపాడు, తేల్ల పూరి, కూలూరు, గ్రామాలకు త్రాగునీటి వసతి కోసం పాణ్యం నియోజకవర్గంలోనిగగ్గటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గుడి వద్ద తాగునీటి వసతి ఏర్పాటు చేసుకోవడం సంతోషించ దగ్గ విషయమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామ సర్పంచ్ సద్దల పద్మావతమ్మ ఆధ్వర్యంలో బోరుకు ఎమ్మెల్యే వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచి పద్మావతమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గగ్గటూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెద్దమ్మ గుడి వద్ద నుండి బోరు వేసి మూడు గ్రామాలకు త్రాగునీటి వసతి కల్పించడం ఎంతో సంతోషించ దగ్గ విషయమని తెలిపారు. రానున్న వేసవికాలంలో సమీప గ్రామాల ప్రజలకు దాహార్తి తీర్చడం ఎంతో ఆనందకరమని తమకు కూడా ఇరుగుపొరుగు వారి నుండి సహాయ సహకారాలు పొందడం ఆహ్వానించదగ్గ విషయమని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పి పి నాగిరెడ్డి, రాయపాటి సర్పంచ్ రామసుబ్బారెడ్డి , గగ్గ టూరు వైసిపి నాయకులు సద్దల శ్రీనివాసరెడ్డి, హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు.. ఎంపీడీవో



వాలంటీర్ల సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కుల గణనా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే లాంటివి కాలయాపన చేసిన, ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు వచ్చిన సచివాలయం, వాలంటీర్లపై చర్యలు తప్పవని ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వాలంటీర్ల సర్వే చాలా తక్కువ నమోదు అయిందని, కుల గణన కూడా సర్వే చేయడం జాప్యం తగదు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నవరత్నాలు, ఇతర పథకాలు ప్రజల్లోకి చేర్చే విధంగా వాలంటీర్లు పనిచేయాలన్నారు వాలంటీర్లు ఇచ్చిన పనిని బాధ్యతాయుతంగా నెరవేర్చాలని సూచించారు. సర్వేలో వెనుకబడిన వాలంటీర్లకు చర్యల నిమిత్తం సంబంధిత గ్రామ కార్యదర్శి దస్తగిరిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పత్తి నారాయణ గ్రామ సర్పంచ్ సిపాటి సంజీవరాయుడు, నానుబాల సంజీవ రాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కుటుంబ సాధికార సభ్యులు సైనికుల్లా పనిచేయాలి


మాట్లాడుతున్న నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్‌న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో టీడీపీ కుటుంబ సాధికార సభ్యులు సైనికుల్లా పని చేయాలని క్లస్టర్ ఇంచార్జి టీడీపీ కౌన్సిలర్ దయసాగర్, 23వ వార్డు ఇంచార్జి సోమలగూడూరు బాషాలు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ కుటుంబ సాధికార సభ్యులతో సమావేశం నిర్వహించారు.సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త, తెదేపా సైనికుల్లా ముందుకు దూసుకెళ్లాలన్నారు. బీవీ. జయ నాగేశ్వర రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రుద్రాక్షల పెద్దయ్య, ఎస్. మారెప్ప, సి.ఉదయ్ , హనుమపురం శీను గౌడ్, సి. మధు, బి .రవి కుమార్, సి.కన్నయ్య, బి .వెంకటేష్ , కే .శివ, పి .ప్రసాద్, సూరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జొన్నగిరికి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ రాక

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామానికి బుధవారం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నట్లు వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుంతుదేవి, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ సోమశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎర్ర నాగప్ప, విద్యాకమిటీ చైర్మన్ గుంత రఘులు తెలిపారు. సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవమ్మ 673పొదుపు సంఘాలక రూ.3.84కోట్ల చెక్కు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తా: టీజీ భరత్


ప్రజలతో మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి :** తాను అధికారంలోకి వచ్చాక కర్నూలులో అర్హులందరికీ సంక్షేమ పథకాలన్నీ అందిస్తానని కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ హామీ ఇచ్చారు. మంగళవారం నగరంలోని 43వవార్డు ఇందిరాగాంధీనగర్, పివినరసింహారావునగర్ లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలను కలిసి రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుఊత ప్రజలు తమకు సొంత ఇళ్లు లేవని, పింఛన్ తీసేశారని, డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని విద్యుత్ సమస్యలున్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తేయువతకుఉద్యోగవకాశాలు కల్పిస్తానన్నారు.రాజశేఖర్‌రెడ్డి, యేసు, నాగేశ్వరరావుచౌదరి, రవికుమార్‌రెడ్డి, అశోక్, వెంకటేష్, లలితమ్మ, చంద్రశేఖర్, వెంకటేష్, రాము, అంజి, భాస్కర్, నరేష్, వీరన్న, సునిల్, ఈశ్వరయ్య, జనసేన పార్టీ నాయకులు పవన్ పాల్గొన్నారు.

# పథకాల అమలులో తండ్రిని మించిన తనయుడు వైఎస్. జగన్

**వైసీపీలో మహిళల సంక్షేమానికే పెద్ద పీట : ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ,ఎమ్మిగనూరు సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక**



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలంలో మంగళవారం నవరత్నాలు అమలులో భాగంగా - 4 వ విడతఆసరాసంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గోనెగండ్ల మండలంలోని గ్రూపులకు మంజూరైన రూ. 3.48 కోట్ల మెగా చెక్కును పొదుపు మహిళలకు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి,ఎమ్మిగనూరుసమన్వయకర్త బుట్టా రేణుక అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మహిళా ఆర్థిక సాధికారత సాధించినప్పుడే కుటుంబ అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారు. పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పనిచేస్తున్నారని, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా ఎదుగుదలతోనే కుటుంబ కూడా అన్ని రంగాల్లో ముందుకు పోతుంది అన్నది మన సీఎం జగనన్న సంకల్పం అన్నారు. అక్కడ కూడా గత తెలుగుదేశం పాలనలాగా లంచాలకు తావివ్వకుండా నేరుగా మహిళల ఖాతాల్లోకి సంక్షేమం చేరుతుందన్నారు.ఇలాంటి పాలన మనకు చాలా అవసరం కావున రానున్న ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థిగా బుట్టా రేణుక పోటీ చేస్తుందని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు.అనంతరం ఎమ్మిగనూరు సమన్వయకర్త బుట్టా రేణుక మాట్లాడుతూ,మహిళలు మహారాణులు కావాలనేదే సీఎం జగనన్న లక్ష్యమన్నారు. అక్కాచెల్లమ్మల కోసం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చరన్నారు.అనంతరం సేవా పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి , సమన్వయకర్త బుట్టా రేణుక, మాట్లాడుతూ వలంటీర్లు అవినీతికి తావులేకుండా ప్రభుత్వ ఫలాలను పేదలందరికి చేరుస్తున్నారన్నారు. పల్లెల్లో సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హైల్త్ క్లీనిక్లు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన సేవాలు అందించడం సంతోషకరమన్నారు. వాలంటీయర్ల వ్యవస్థతో పారదర్శకంగా పథకాలు చేరిక. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న జగనన్నను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు.ఈ కార్యక్రమంలో బుట్టా నీలకంఠప్ప , ఎంపీపీ నసురుద్దీన్ , వైస్ ఎంపీపీ వెంకటరమరెడ్డి, గోనెగండ్ల మండల యూత్ ప్రెసిడెంట్ బందే నవాజ్, కన్వీనర్, జడ్పీటీసీ, కో ఆప్షన్ మెంబెర్, జెడ్పీటీసీ, మండల జేసియస్ కన్వీనర్, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు గోనెగండ్ల మండల అధికారులు తహశీల్దార్, ఎంపీడీఓ, డియర్ డిఓ పీడీ, డియర్ డిఓ, ఎపిఎం, వలెంటెర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర పునర్నిర్మాణం చంద్రబాబుతోనే సాధ్యం..

**డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి..**



**డోన్,మేజర్‌న్యూస్ :** నవ్యాంధ్ర పునర్నిర్మాణంచంద్రబాబుతోనే సాధ్యం అని డోన్‌టిడిపి ఎమ్మెల్యేఅభ్యర్థి ధర్మవరంమన్నేసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం డోన్‌మండలం,కొచ్చెరువు గ్రామంలో మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి హాజరయ్యారు.తెదేపా శ్రేణులు గ్రామంలో డోర్ టు డోర్ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ తెదేపా ప్రకటించిన మినీమేనిఫెస్టో ద్వారా మహిళలు, నిరుద్యోగ యువత, రైతులకుఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీ కృష్ణగౌడ్ , అబ్బిరెడ్డిపల్లె గోవిందు, ఎల్ఐసి శ్రీరాములు, కొచెరువు నాగన్న ,రామాంజనేయులు, వెంకటేష్, మధు రెడ్డి, మహేశ్వర రెడ్డి ,చిన్న రామచంద్రుడు ,పెద్ద రామచంద్రుడు, మధుసూదన్ రెడ్డి, చనుగొండ్ల కాశీ విశ్వనాథ్, చింతలపేట వెంకటరాముడు , గుల్షన్, బబ్లూ యాదవ్, గుండాల జగన్ ,తాడురు వీరాంజి , నక్కవాగుల పల్లె బాలకృష్ణ ,మురళీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో సర్పంచుల తీర్మానం అవసరం లేదా?

**- సర్పంచుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం ..- అట్టేకల్లు సర్పంచు**


మాట్లాడుతున్న గ్రామ సర్పంచు

**ఆస్పరి,మేజర్‌న్యూస్ :** ఆం.ప్ర.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో సర్పంచుల హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని ఆస్పరి మండలం అట్టేకల్లు సర్పంచు జోగి లతశ్రీ ఆరోపించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, అట్టేకల్లు గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిసెంట్ల ను ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ప్రజ ల చేత ఎన్నుకోబడ్డ స్థానిక ప్రజాప్రతినిధుల హక్కులను దుర్వినియోగం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం గ్రామ సర్పం చులకు సర్వ హక్కులున్న గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా ఏ పని మొదలు పెట్టుకోకూడదని రాజ్యాంగంలో పొందు పరిచిన ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ నాయకుల అండదండలు మెండుగా ఉన్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏ చిన్న పని మొదలు పెట్టిన సర్పంచుల తీర్మానం అవసరం. అయితే మా గ్రామ పంచాయతీలో తీర్మానం లేకుండా క్షేత్ర స్థాయకుడిని ఏలా ఎంపిక చేస్తారని అధికారులను నిలదీశారు. గ్రామ సర్పంచులు తీర్మానానికి మాత్రమే పరిమితమా... ఫీల్డ్ అసిస్టెంట్లను ఎంపిక చేయడంలో పంచాయతీ తీర్మానం అవసరం లేదా అని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ మార్గంలో ఎంపికైన ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని వారు కోరారు.

# సిద్ధం సభ మీద ఉన్న దృష్టి ప్రజా సమస్యలపై ఎందుకు పెట్టలేదు

**అమృత్ స్కీమును నిర్వీర్యం చేశారు..మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**



ప్రజలకు మేనిఫెస్టోను వివరిస్తున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వైకాపా ప్రభుత్వం సిద్ధం సభమీదపెట్టిన దృష్టి ప్రజాసమస్యలపైఎందుకు పెట్టడం లేదని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. మంగళవారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆమె బొరుగుల బట్టి వీధి, గీతా వీధి, అమ్మవారి శాల వీధి, సత్రం బజారులలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి తెలుగుదేశం జనసేన అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె ఆగిపోయిన వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి హయాంలో భవిష్యత్తులో ఆళ్లగడ్డకు నీటి ఎద్దడి రాకుండా అమృత్ స్కీమును తీసుకొని వచ్చామని, అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ స్కీమ్ ను పూర్తి చేయకుండా నిధులను నిర్వీర్యం చేసిందని, దీనికి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం సిద్ధం సభ మీద పెట్టిన దృష్టి ప్రజా సమస్యలపై పెట్టింటే బాగుండేదన్నారు.సిద్ధం కార్యక్రమం నిజంగా విజయవంతమై ఉంటే కవరేజ్ కోసం వెళ్ళిన విలేకరులపై దాడి చేయాల్సిన అవసరం ఏమి వచ్చింది అన్నారుదాడి చేయాల్సిన అవసరం ఏమి వచ్చింది అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వైకాపా నాయకులు అధికారం కోల్పోయేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో రౌడీయిజం, గుండాయిజం, కమిషన్ ల రాజ్యం ఎక్కువైందన్నారు. ఆస్తులను లాక్కొని నీచ సంస్కృతికి తెర లేపారన్నారు. ఎమ్మెల్యే వాళ్ళ అమ్మను ఎన్నికల ప్రచారానికి పంపిస్తే ఎన్ని ఓట్లు వస్తాయో చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, మాజీ జెడ్పిటిసి చాంద్బాషా, తెదేపా నాయకులు డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, నన్నే బై గారి జిలానీ, కందుకూరు మాధవరెడ్డి, భాస్కర్ యాదవ్, రామాచారి, ఇటిక్యాల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న భక్తులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మంగళవారం భక్తులు రూ. 80,116ల విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో ఎం. రామకృష్ణ తెలిపారు. నంద్యాల పట్టణం అయ్యలూరు మెట్టకు చెందిన భజంత్రీ రామశంకరయ్య, పార్వతమ్మ, రూపాదేవి, మనోహర్‌లు కుటుంబ సమేతంగా విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశీర్వచ మండపం నందు దాతలను సత్కరించి లడ్డు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కంపమళ్ళ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సీఎం కావాలని ప్రత్యేక పూజలు



దేవాలయంలో 101 టెంకాయలు కొడుతున్న టీడీపీ నాయకులు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఏపీ సీఎం చంద్రబాబు గెలవాలని అలాగే ఎమ్మిగనూరు నియోజక వర్గం నుంచి బీవీ జయనాగేశ్వరరెడ్డి టీడీపీ టికెట్ సాధించి ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ మంగళవారం మండల తెలుగుయువత ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు చింతలాముని నల్లారెడ్డిస్వామి దేవాలయం 101 టెంకాయలు దేవునికి సమర్పించారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి రావాలని బీవీ ఎమ్మెల్యే కావాలని పూజలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుపతయ్యనాయుడు, బేతాలబడేసా,రామాంజినేయులు, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రంగస్వామి నాయుడు,ఎరబాడు శ్రీనివాసులు, కులుమాల రాముడు. ఒంటెడుదిన్నెరమేష్ ఆచారి, హెచ్ కైరవాడి పెద్దయ్య, నూరహమ్మద్, , మదీనా, జయపాల్, భారతం రహంతుల్లా, ఒంటెదుదిన్నె సురేష్ నాయుడు, కొత్తింటి పక్కర్దీన్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో సంపూర్ణ భగవద్గీత పారాయణం



పారాయణం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** భీష్మ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కర్నూలుపట్టనం సంకల్‌భాగ్‌లోని శ్రీగీతా ప్రచార ధామం నందు మంగళవారం సంపూర్ణ భగవద్గీత పారాయణ యజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు పట్టణంలో గీతా ప్రచార సంఘం సభ్యులు సామూహికంగా కలిసి 701శ్లోకాలను అత్యంత భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. ఈ సందర్భంగా గీతా ప్రచార సంఘం అధ్యక్షుడు డివి.రమణ మాట్లాడుతూ గీతను ఆశ్రయించి సకల శాస్త్రాలను ఉన్నాయని, భగవద్గీత మన చేతిలో ఉంటే అన్ని మన చేతిలో ఉన్నట్లేనని, అటువంటి భగవద్గీత వ్యాప్తికి అన్ని విద్యా సంస్థలు, ధార్మిక సంస్థలు, దేవస్థానాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం కార్యదర్శులు జగన్నాథగుప్తా, అనంత అనిల్‌కుమార్, ఇల్లూరు వెంకటరమణ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిసత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, సింహాద్రి రమేష్, ఎస్‌జి.మహబలేష్, సావిత్రమ్మ, గీతా ప్రచార సంఘం అధ్యక్షుడు డి.వి.రమణ పాల్గొన్నారు.

# చేనేతల మద్దతు బుట్టా రేణుకకే

**◆ ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు గడిగె రామదాసు**



బుట్టా రేణుకను కలిసిన కుర్ని సంక్షేమ సంఘం నాయకులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రతి ఒక్క చేనేత కార్మికునికి సంక్షేమాన్ని అందించిన వైయస్సార్సీపీ ప్రభుత్వానికి, అదేవిధంగా ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకమ్మకే మా చేనేతల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు గడిగె రామదాసు అన్నారు.మంగళవారం ఆయన ఆదోని కుర్ని సంక్షేమ సంఘం నాయకులు ఉమేష్ పాయ్, రవికుమార్, నాగరాజులతో కలిసి ఎమ్మిగనూరులోని బుట్టా రేణుక నివాసంలో ఆమెను కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు, వైసీపీ కార్యకర్తల అందరి సహకారంతో చేనేతలంతా కలిసికట్టుగా పనిచేసి ఎమ్మిగనూరులో బుట్టా రేణుకమ్మను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే వైసీపీని గెలిపిస్తాయన్న ధీమాని వారు వ్యక్తం చేశారు.

# టీజీ వెంకటేష్‌ను సన్మానించిన లయన్స్ క్లబ్ కర్నూలు పోర్ట్ ప్రతినిధులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**



ప్రతిష్టాత్మక సంసద్ మహారత్న అవార్డును అందుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌ను మంగళశారం లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు పోర్ట్ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు పోర్ట్ అధ్యక్షుడు దామెర ప్రభాక ర్, సభ్యులు డాక్టర్ మద్దయ్య, దుర్గా నాగేశ్వరరావుయాదవ్, రమణగౌడ్, శ్రీనివాసబోస్, రత్నప్రసాద్ పాల్గొన్నారు.

# నిధులు కేంద్రానివి – సోకులు ప్రభుత్వానివి

- బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం
- ఐదు కోట్ల మందితో ఆడుకుందాం రా కాదు – ఆడుకున్నారు
- అరాచక, అవినీతి వైసీపీ పాలనకు చరమగీతం పాడుదాం
- వైసీపీ నాయకులే శిల్పా కుటుంబం ఆరాచకాలను బయట పెడుతున్నారు



మాట్లాడుతున్న అభిరుచి మధు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సోకులు చేసుకుంటూ అభివృద్ధి చేశామని వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక బీజేపీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో బీజేపీ ప్రభుత్వం బుధవారం నుంచి నిర్వహి స్తున్న ప్రజా పోరు యాత్ర రూట్ మ్యాప్‌పై ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం సోకులు చేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీజేపీతో నే అభివృద్ధి సాధ్యమన్నారు. ఐదు కోట్ల ప్రజలతో ఆడుకుందాం రా కాద ని, ప్రజల జీవితాలతో ఆడుకున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ అవినీతి అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొ న్నారు. కేంద్రం నిధులు ఇస్తే కాని ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. కేంద్రం అప్పులు ఇవ్వకపోతే పూట గడవదని తెలిపారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఎక్కడా లేదని, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు లేని రాష్ట్రమన్నారు. అభివృద్ధి లేకుండా అవినీతి రాజ్యమేలుతుందని తెలిపారు. పరిశ్రమలు రాకపోగా, ఉన్నవి పారిపోయాయని అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ నిధులు మళ్లించిన ఘనత రాష్ట్రానికే దక్కుతుందని తెలిపారు. కరోనా సమయంలో రాష్ట్రం చేతులెత్తయ్యడం తో కేంద్రం ఆదుకుందన్నారు.రాష్ట్రం నుంచివచ్చే కరోనా బాధితులను ప్రక్క రాష్ట్రాల సరిహద్దుల్లో పోలీసులు ఆపి వేశారన్నార ని గుర్తు చేశారు. అమ్మ ఒడి రాక రకరకల జిమ్మిక్కులు ప్రదర్శించారని తెలిపారు. మోసపూరిత వాగ్దానాలు చేసి నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడి అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారన్నారు. నంద్యాలలో మెడికల్ కళాశాలకు నిధులు ఇచ్చిన ఘనత కేంద్రానిదేనని, ఆ నిధులు ఎవరు ఇచ్చారో చెప్పుకోలేని దుస్థితి రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం నిధులు తప్పవని తెలిపారు. కేంద్రం, రాష్ట్రం, నంద్యాల అభివృద్ధి చెందాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలని తెలిపారు. అనంతరం సీనియర్ బీజేపీ నాయకులు కశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఢిల్లీలో బీజేపీ సమావేశంలో దిశ నిర్దేశం చేశారన్నారు. బీజేపీ ప్రభుత్వంలో పదేళ్లలో 5 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు పైకి వచ్చారన్నారు. పది కోట్ల మందికి ఉచితంగా ఉజ్వల గ్యాస్ అందించారని తెలిపారు. గ్రామాల్లో శుద్ధ జలాలు, గర్భిణీలకు పౌష్టిక ఆహారం, యువతకు ఉజ్వల భవిష్యత్, రైతులకు, పింఛన్ దారులకు నేరుగా అకౌంట్‌లో, ఒలంపిక్ క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, క్రీడా నైపుణ్యం, అంగన్‌వాడీ కేంద్రాలు, పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు, రైతులు లాభ పడటానికి చిరు ధాన్యాల ఉత్పత్తితోపాటు 2047కు దేశం వికసిత భారత్‌గా చూడాలన్నదే బీజేపీ ప్రభుత్వ ఆశయమన్నారు. కశెట్టి చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, స్వాతి, లింగన్న, రమేష్ ,పాల్గొన్నారు.

# అనువైన స్ట్రాంగ్ రూమ్‌ను గుర్తించండి: జిల్లా కలెక్టర్



పరిశీలిస్తున్న కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి :** పోలింగ్ మెటీరియల్ పంపిణీకి అనువైన స్ట్రాంగ్ రూమ్‌ను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.సృజన, జేసీ నారపురెడ్డి మౌర్యకు సూచించారు. మంగళవా రం స్థానిక పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రి డిస్పాచ్ సెంటర్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. కల్లూరు తహసీల్దార్ మునివేలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం, గంజాయి రవాణా చేసే వారిపై చర్యలు– జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో ఎవరైనా అక్రమ మద్యం, గంజాయి, నగదు, నాటుసారాయి, రవాణా, విక్రయం చేసిన వారిపై, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో చెక్‌పోస్టుల వద్ద సివిల్ పోలీసులు, సెబ్ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా 145 మద్యం బాటిళ్లు, కర్నాటకకు అక్రమంగా మద్యం 480 బాటిళ్లు సీజ్ చేయడం జరిగిందన్నారు. 8మందిని ముందస్తు చర్యల్లో భాగంగా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దగ్గర బైండోవర్ చేయించడం జరిగిందన్నారు. 5డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడంతో పాటు 5 ఓపెన్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. 71 లీటర్ల నాటుసారాను సీజ్ చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని 62మందిపై రూ. 23,580లు జరిమానా విధించడం జరిగింది.

సూర్య

బుధవారం | 21 ఫిబ్రవరి 2024

## వైభవంగా ముగిసిన సిద్దేశ్వరస్వామి జాతర మహోత్సవాలు



**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద కొండ గుహలో కొలువైన శ్రీ సిద్దేశ్వరస్వామి జాతర మహోత్సవాలు మంగళవారం వసంతోత్సవ కార్యాక్రమాలతో అత్యంత వైభవంగా ముగిసాయి. ఈ నెల 13వ తేదిన కంకణధారణతో ప్రారంభంమైన ఉత్సవాలు రథోత్సవం, లంకాదహన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా బయలు నాటకాలు, కన్నడ నాటక ప్రదర్శనాలు ఆలరించాయి. గిత్తలతో బండలాగుడు పోటిలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యాక్రమాలు జరిగాయి. ఉత్సవాలకు భక్తులు మండలం నుండి కాకుండా సమీప కర్నాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బంధోబస్తును నిర్వహించారు.

## టీడీపీతోనే అభివృద్ధి: గౌరుచరితారెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న గౌరుచరితారెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మండలంలోని హుసేనాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరుచరితారెడ్డి గ్రామంలోని ఇంటింటికి చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, టీడీపీ నాయకులు గోవిందరెడ్డి, మహబూబ్‌బాష, సమీనా, మధు, సామన్న, రామచంద్రుడు, నాగరాజు, బజారన్న, రవి, నాగరాజు, విక్రమ్, లోకేష్, కటినేని నారాయణ, వడ్డే నారాయణ, శివుడు, మధు, కురువ గోవిందు, మధు, జయక్రిష్ణ, సమివుల్లా, వలి పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ఉత్తమ పురస్కారాలు



సేవారత్న పొందిన వాలంటరీలతో అధికారులు, నాయకులు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** గ్రామాలలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఇంటి దగ్గరికే ఉత్తమ సేవలందించిన వాలంటరీలకు ప్రభుత్వం ఉత్తమ పురస్కారాలను ప్రకటించడం జరిగింది. ఈ పురస్కారాలను మంగళవారం స్థానిక యంపిడిఒ కార్యాలయం నందు యంపిడిఒ ఇద్రూష్ బాష అధ్యక్షతన మండల కన్వీనర్ మల్లికార్జున,జెఎసి మండల అధ్యక్షులు రాజారెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ వాలంటరీలకు ఉత్తమ సేవారత్న,(కుంకనూరు రవికుమార్,కరివేముల తెలుగు గంగరాజు,అలారుదిన్నె లక్ష్మణ,తెర్నేకల్ నాగరాజు,పి.కోటకొండ పెద్దయ్య )లను శాలువాలతో సన్మానించి ఉత్తమ ప్రశంసా పత్రాలను అందించారు. మిగిలిన 294 మంది వాలంటరీలకు సేవామిత్ర పథకాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలకు అత్యుత్తమ సేవలందించాలనే సంకల్పంతో ప్రతి గ్రామంలో వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూస్తోందన్నారు. అయితే వాలంటరీలు కూడ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను వమ్ము చేయకుండా గ్రామాలలోని ప్రజలకు ఉత్తమ సేవలను అందిస్తూ ప్రశంసలు తీసుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు వైకాపా నాయకులు లుముంబ,యంపిటిసి సభ్యులు తపాలా శ్రీనివాసులు నాయుడు,వెలమకూరు రామచంద్ర,పల్లెదొడ్డి చంద్రన్న,పాలకుర్తి ప్రతాప్,చిన్నారెడ్డి,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తల వీరంగం

### – ఈనాడు కార్యాలయంపై దాడి

### – నిరసన పేరుతో ధర్నా నిర్వహించి కార్యాలయంపై దాడి



నిరసన వ్యక్తం చేస్తున్న వైసీపీ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలో వైసీపీ కార్యకర్తలు వీరంగం సృష్టించారు. మంగళవారం సాయంత్రం నగరంలోని ఈనాడు ప్రాంతీయ కార్యాలయంపై వైసీపీ కార్యకర్తలు దాడికి దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈనాడు దినపత్రికలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై వ్యతిరేకంగా కథనం ప్రచురితమైన నేపథ్యంలో మంగళవారం వైసీపీ కార్పొరేటర్లు నారాయణరెడ్డి, గాజుల శ్వేతారెడ్డి, దండు లక్ష్మికాంతరెడ్డి, నరసింహులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, వైసీపీ యువజన నాయకులు అక్కిమి హనుమంతరెడ్డితోపాటు పలువురు కార్పొరేటర్లు, అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు రోత రాతల ఈనాడు డౌన్‌డౌన్ అంటూ ఫ్లెక్సీతో ర్యాలీగా ఈనాడు కార్యాలయానికి చేరుకొని నిరసన నిర్వహించారు. హఠాత్తుగా కొందరు కార్పొరేటర్లు, నాయకులు ఈనాడు కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. కార్యాలయం తలుపులు పగులగొట్టేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈనాడు కార్యాలయంపైకి రాళ్లు విసిరి దాడులకు పాల్పడటతో అద్దాలు పగిలాయి. ఈనాడు పత్రికకు వ్యతిరేకంగా నినాదాలు పత్రికలను దగ్ధం చేశారు. దీంతో అక్కడే కొందరు జర్నలిస్టులు సైతం ఈ చర్యలను అడ్డుకోవడంతో ఉద్రిక్తత పెరిగింది. పోలీసులు రంగప్రవేశం చేసి నిరసనను అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనలో వైసీపీ యువనాయకుడు అక్కిమిహనుమంతరెడ్డి కాలికి గాయాలయ్యాయి. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించారు.

### గ్రామ, వార్డుల అభివృద్ధికి

## వాలంటీర్ల సేవలకు పురస్కారాలు



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే సచివాలయ వ్యవస్థను గ్రామ, వార్డు వాలంటీర్లు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ వార్డు వాలంటీర్లు ఆయా సచివాలయాల పరిధిలో కేటాయించిన ఇళ్ళకు సంబంధించి అర్హులైన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారి గడప చెంతకు చేరుస్తూ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతున్నది. గోస్పాడు మండలంలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను ప్రభుత్వం గుర్తించి వారికి సేవా పురస్కారాలను నగదులను ఎమ్మెల్యే శిల్పా రవి చేతుల మీదుగా అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాలంటీర్ల సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి ప్రతి ఏడాది సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అనే పురస్కారాలను నగదు అందజేస్తూ సత్కరించడం స్వచ్ఛంద సేవకులుగా ఉంటూ వారికి కేటాయించిన పరిధిలోని 50 కుటుంబాలలో కుటుంబ సభ్యులుగా ఉంటూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వారి చెంతకు చేరవేస్తూ మన్ననలను పొందడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని, సంతృప్తిని అందిస్తున్న వాలంటీర్ల సేవలు ప్రశంసనీయమన్నారు. ఈకార్యక్రమ ంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, ప్రహ్లాదరెడ్డి, పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశావర్కర్లుగా గుర్తించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** గిరిజన గూడేలలోని ఆసుపత్రుల్లో కమ్యునిటి హెల్త్ వర్కర్లుగా పనిచేస్తున్న గిరిజన మహిళలను ఆశా వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏసురత్నం, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు భారతి, లక్ష్మి, శారదలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా కమ్యునిటి హె ల్త్‌వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు తక్కువ తేనాలు ఇస్తు వారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. ఆశావర్కర్లుగా సమానంగా పనిచేస్తున్నప్పటికి వారిని ఆశా వర్కర్లుగా గుర్తించకపోవడం బాధకరమని అన్నారు. కమ్యునిటి హెల్త్ వర్కర్లుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని ఆశా వర్కర్లుగా గుర్తించి రూ. 10వేలు వేతనం ఇవ్వాలని అన్నారు. గూడేలలో అధికారులకు అందుబాటులో ఉంటూ సంవత్సరాలు తరబడి వేతనాలు రాకున్నప్పటికి గూడేలలో సేవలందిస్తున్నారని, వెంటనే వారికి పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలన్నారు. ప్రతి నెలా వేతనాలకు సంబంధించిన రికార్డులు తీసుకుంటున్నారే కాని, ఇచ్చే తక్కువ జీతం కూడా నెల నెల ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యాలయ చుట్టు తిరుగుతున్నా ఇదిగో పడ్డాయి, అదిగో పడ్డాయని , మీ ఖాతాలను చెక్ చేసుకోండి అంటూ కాలయాపన చేస్తున్నారని వెంటనే వారికి జీతాలు చెల్లించాలన్నారు. కమ్యునిటి హెల్త్ వర్కర్లకు యూనిఫాం, మెడికల్ కిట్లు, సెల్‌ఫోన్‌లు ఇవ్వాలనికోరారు. శ్రీశైలం ఐటిడిఎ పరిధిలో పనిచేస్తున్న వారికి బడ్జెట్ ఉన్నా నెల నెల వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని , ఐటిడిఎ పిఓ వెంటనే స్పందించి కమ్యునిటి హెల్త్ వర్కర్ల జీతాలు అందేలా చర్యలు తీసుకోని వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యునిటి హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

## నంద్యాల కమీషనర్ బదిలీనా! బదిలీ వేటా!

(మొదటిపేజీ తరువాయి)

నంద్యాల మున్సిపాలిటీ కేంద్ర బిందువుగా మారింది. చివరికి అధికార పార్టీ మున్సిపల్ మాజీ చైర్మెన్ దేశం సులోచన కౌన్సిల్ సమావేశం సాక్షిగా మున్సిపాలిటిలో సాగిన అక్రమాలను ఒక్కొక్కటిగా ప్రశ్నల వర్షం కురి పించిన విషయం పాఠకులకు విధితమే. ఆమె వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే లేపాయి. గడచిన నాలుగు నెలల్లో నంద్యాల మున్సిపాలిటి నిధులు భారీగా వినియోగం కావడంతో అధికార పార్టీ దిద్దుబాటు చర్యలకు దిగింది. ప్రధానంగా నిధుల వినియోగంపై ఆరోపణలు రావడంతో కమిషనర్ బదిలీకి పై స్థాయిలో అధికార పార్టీ పావులు కదిపినట్లుగా తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పలువురు కమిషనర్లను బదిలీ చేసిన విషయం పాఠకులకు విధితమే. ఆ బదిలీల్లో నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డిని మాతృ సంస్థకు బదిలీ అయ్యారు. ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయ్యారా అధికార పార్టీ ఆయనపై బదిలీ వేటు వేసిందా అన్న అంశం అధికార యంత్రాంగంలో చర్చ సాగుతున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

నంద్యాల కమిషనర్‌గా రవిచంద్రారెడ్డి సుమారు 18 నెలల క్రితం బాధ్యతలు చేపట్టారు. తాడేపల్లి అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేస్తున్న ఆయనను ప్రభుత్వం నంద్యాల కమిషనర్‌గా బదిలీ చేసింది. పే అండ్ అకౌంట్స్ శాఖలో పని చేస్తున్న ఆయన గత నాలుగున్నర సంవత్సరాల నుంచి మున్సిపల్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారులు డిప్యూటేషన్‌పై ఇతర శాఖల్లో ఐదు సంవత్సరాలు పని చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆ విభాగంలో మున్సిపల్ శాఖకు డిప్యూటేషన్‌పై రవిచంద్రారెడ్డి పని చేస్తూ వచ్చారు. ఇదంతా గతమయితే గడచిన నాలుగు నెలలుగా నంద్యాల మున్సిపాలిటిలో వివాదాస్పద అంశాలకు ఆయన కేంద్ర బింధువుగా మారినట్లు తెలుస్తోంది. అత్యవసర పనుల క్రింద మున్సిపల్ నిధులను భారీగా వినియోగం అయ్యాయి. కౌన్సిల్‌కు రాకుండానే అత్యవసర పనులు జరిగిపోవడం, బిల్లుల చెల్లింపు శరవేగంగా సాగుతూ వచ్చింది. ఒక కాంట్రాక్టర్‌కు రూ. లక్ష ల్లో చెల్లింపులు జరిగిపోయాయి. చివరకు సాధారణ నిధుల నుంచి భారీగా నిధులు వినియోగమయ్యాయి. సాధారణంగా మున్సిపాలిటి పరిధిలో ఏదైనా పనులు చేయాలంటే టెండర్ ప్రక్రియ ద్వారా చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకు మున్సిపల్ కౌన్సిల్ అనుమతి తప్పని సరి. అత్యవసర పనుల క్రింద కమిషనర్లకు రూ. 2 లక్షల వరకు నిధులను వివిధ పనుల క్రింద వినియోగించే వెసలుబాటును మున్సిపల్ చట్టం కల్పించింది. ఇదే అంశం క్రింద మున్సిపాలిటిలో రూ. లక్షల్లో అత్యవసర పనులతోపాటు ప్రభుత్వ పథకాల క్రింద నిధులను వినియోగించారు. సి బిల్లుల రూపేనా రూ. లక్షల్లో నిధులు వినియోగం అయ్యాయి. తాజాగా నంద్యాల మున్సిపాలిటిలో కాంట్రాక్టర్‌గా ఒకరిని అధికార పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకుడు ఒకరు ముఖ్య అధికారి ఒకరికి పరిచయం చేశారు. అదే కాంట్రాక్టర్‌ను మరో ద్వితీయ శ్రేణి నాయకులు ఒకరు ప్రాధాన్యత ఇవ్వవద్దని అదే ముఖ్య అధికారికి చెప్పారు. అప్పటికే నిధుల వినియోగం అంశం జోరుగా సాగుతూ వచ్చింది. రెండవసారి చెప్పిన ద్వితీయ శ్రేణి నాయకుడి మాట చెల్లుబాటు కానట్లు తెలుస్తోంది. ప్రభుత్వం జగనన్న సురక్ష క్రింద విద్యార్థులకు, ప్రజలకు అత్యవసరంగా సర్టిఫికేట్లను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇందుకు ప్రభుత్వం ప్రతి సచివాలయానికి రూ. 12500 నిధులను విడుదల చేసింది. నంద్యాల మున్సిపాలిటిలో 42 సచివాలయాలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి సుమారు రూ. 6 లక్షల నిధులు విడుదలయితే జగనన్న సురక్ష కార్యక్రమాలను చేపట్టిన కాంట్రాక్టర్‌కు రూ. 14 లక్షల చెల్లింపులు జరిగింది. మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను మినహాయించి మిగిలిన మొత్తాన్ని కాంట్రాక్టర్‌కు చెల్లించారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం క్రింద ప్రతి అర్బన్ హెల్త్ సెంటర్లకు రూ. 60 వేల చొప్పున రూ. 4.40 లక్షలు విడుదల చేసింది. అర్బన్ హెల్త్ సెంటర్ల నుంచి సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష పథకాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నంద్యాల మున్సిపాలిటిలో 29 క్యాంపులను నిర్వహించారు. ఇందుకు రూ. 31 లక్షల బిల్లులను కాంట్రాక్టర్ సమర్పించారు. ప్రభుత్వం నుంచి విడుదలైన రూ. 4.40 లక్షలు చెల్లించేశారు. మిగిలిన మొత్తాన్ని చెల్లించే సమయంలో అధికారపార్టీ ద్వితీయ శ్రేణి ముఖ్య నాయకుడికి విషయం తెలియడంతో మున్సిపల్ అధికారులను మందలించినట్లు తెలుస్తోంది. మొదట సమర్పించిన రూ. 31 లక్షలను కుదించి రూ. 27 లక్షల క్రింద తిరిగి బిల్లులను రూపొందించారు. అప్పటికే మున్సిపల్ సాధారణ నిధులు దాదాపు వినియోగించడంతో అధికార పార్టీ ద్వితీయ శ్రేణి ముఖ్యనాయకుడు ఒకరు బిల్లుల చెల్లింపుకు బ్రేక్‌లు వేశారు. ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల్లో సైతం సాధారణ నిధుల క్రింద బిల్లుల చెల్లింపులు జరిగిపోయాయి. కౌన్సిల్‌కు రాకుండా సాధారణ నిధులను వినియోగించడంతో అధికార పార్టీ నంద్యాల అధిష్టానానికి ఆగ్రహం తెప్పించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే నిధుల వినియోగాన్ని బయటకు వచ్చిన వెంటనే ఆయన బదిలీకి వేగంగా పావులను కదిపినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్ల బదిలీలలో నంద్యాల కమిషనర్‌కు అధికార పార్టీ ముఖ్యనేత స్థానం కల్పించినట్లు తెలుస్తోంది.



గత కమిషనర్ రవిచంద్రారెడ్డి

## సంక్షేమమే వైసీపీ లక్ష్యం



హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** సంక్షేమమే వైసీపీ లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. కల్లూరు మండల పరిధిలోని ఏ.గోకులపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన వక్కెర వాగు బ్రిడ్జి, డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను ఆయన మంగళవారం ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించండి



ప్రజలతో మాట్లాడుతున్న ప్రమీలాదేవి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం మాస్ మీడియా అధికారి ప్రమీలదేవి అన్నారు. మంగళవారం కల్లూరు మండల పరిధిలోని పెద్దటేకూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రఘు, డిప్యూటీ మెడో చంద్రశేఖర్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన యువత



టీడీపీతో చేరిన యువత

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ సమక్షంలో యువకులు టీడీపీలో చేరారు. నగరంలోని 48వవార్డు పరిధిలోని కారల్‌మార్క్సనగర్‌కు చెందిన విజయ్ బృందం లక్కీటూగోపినాథ్ ఆధ్వర్యంలో మంగళవారం వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీజీ భరత్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నూలులో తనతోనే అభివృద్ధి జరుగుతందని యువత పార్టీలో చేరుతున్నారన్నారు. తాను గెలిచిన తర్వాత కారల్ మార్క్స కాలనీ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మన్సూర్‌అలీఖాన్, దేవా, సౌభాగ్యమ్మ, జనసేనాయకులు పవన్, బూత్‌ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# 50 రోజుల్లో కొండ సుంకేసులకు పంపిస్తాం : ఫిరోజ్



నడిగడ్డలో జరిగిన చాయ్ పే చర్చా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఫిరోజ్



చంద్రబాబు మేనిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాలరూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని నడిగడ్డలో తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ విస్తృతంగా పర్యటిస్తూ చంద్రబాబు మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన ఖిజర్ మస్జీద్ వద్ద చాయ్ పే చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. నంద్యాల పట్టణానికి గుండె లాంటి పట్టణాన్ని గత 20 ఏళ్లుగా శిల్పా కుటుంబం నిర్లక్ష్యం చేసిందని పాత పట్టణంలో ఎక్కడ చూసినా అతుకుల రోడ్లు, గుంతలు, అసమర్ధ డ్రైనేజీ, కరెంట్ వైర్లు రోడ్డుపై వేలాడుతూ ప్రమాదం ఉన్నాయన్నారు. శిల్పా కుటుంబ ఆదేశాల మేరకు పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం పాత పట్టణంలో చెత్తా చెదారం రోడ్లపై పేరుకునిపోయిందన్నారు. ఫరూక్ బరిలో ఉన్నారని తెలిసి వెన్నులో భయంపుట్టి పాత పట్టణంలో ఫరూక్ హయాంలో వేసిన రోడ్లకు, కాల్వలకు మరమ్మతులు చేసి అభివృద్ధి చేసి శిలాఫలకాలు వేసుకుని మైనారిటీలు ఓట్లు పొందాలనే ఉద్దేశంతో నంద్యాల ఎమ్మెల్యే డబ్బా కొట్టుకోవడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. మార్పు రావాలని తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం రావాలి మన నంద్యాల భవిష్యత్తు బాగుండాలంటే ఎన్ఎండి ఫరూక్‌కు సంపూర్ణ సహకారం ఉండాలన్నారచు. ఇంకో 50రోజుల్లో వీళ్ళను కొండ సుంకేసులకు పంపిస్తామని, రాబోయే ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. చెత్తపన్నుల పేరుతో వందలాది రూపాయలను, కమర్షియల్ కరెంట్ బిల్లుల పేరిట వేలాది రూపాయలను ఈ ప్రభుత్వం లూటీ చేస్తుందన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

### ఎం.పి.డి.ఓ విజయరావు సూచన

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బండిఆత్మకూరు ఎం.పి.డి.ఓ విజయరావు తెలిపారు. మంగళవారం మండలంలోని పార్నపల్లె మండల, ప్రాథమిక పాఠశాలలలో ఈ.ఓ.ఆర్.డి. శ్రీనివాసులు, ఎం.ఇ.ఓ మోహన్‌రెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే నిర్వహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని భోజనం నాణ్యతగా ఉండాలని ఏజెన్సి నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటరాముడు, వెల్ఫేర్ అసిస్టెంట్ మనోజ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



నిర్వాహకులకు సూచనలు చేస్తున్న ఎం.పి.డి.వో విజయరావు

# సమస్యలపై గలమెత్తుతారా..?

(మొదటిపేజీ తరువాయి)

కర్నూలు జిల్లా లో 2023-24 వ సంవత్సరం లో 5 మండలములలో 19 సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించారు. 2024-25 సం కర్నూలు జిల్లాలోని 21 మండలములను తీవ్రమైన కరువు ప్రాంతాలుగా 2 మండలాలను మధ్యంతర కరువు ప్రాంతములుగా జీవో ఎంఎస్ నంబర్ 4 రెవెన్యూ (డిఎం 11) అక్టోబర్ 31 2023 విపత్తుల నిర్వహణ శాఖ ప్రకటించింది.

కరువును అధిగమించడం కొరకు ముందస్తుగా మంచి నీటిని ట్యాంకర్లతో రవాణా చేయాల్సిన గ్రామాలు దాదాపు 169 ఉన్నాయని, ఇందుకు రూ.988.70 లక్షలు అవసరమవుతాయాని అంచనా వేసారు తీవ్రమైన కరువు ప్రాంతాలకు అవసరమయ్యే మొత్తము 1498.50 లక్షలతో బడ్జెట్ ప్రతిపాదనలు పంపినట్లు అధికారిక లెక్కల ప్రకారం ఆర్ డబ్ల్యు ఎస్ జిల్లా అధికారులు సమాచారం వెల్లడించినట్లు తెలిసింది.

ఆదోని మండలంలో 10 గ్రామాలు, ఆలూరులో 8, ఆస్పరిలో 10 , సి.బెళగల్లో 9 , చిప్పగిరిలో 11 , దేవన కొండలో 10, గోనెగండ్లో 5, గూడూరులో 3, హాలహర్విలో 7, హొలగుందలో 9, కల్లూరులో 7, కోడుమూరులో 13, కోసిగిలో 6 , కౌతాళంలో 10, క్రిష్ణగిరి లో 7 , మద్దికేర లో 5, మంత్రాలయంలో 5 , నందవరంలో 4, ఓర్వకల్లో 7 , పత్తికొండలో 5 , పెద్ద కడబూరులో 10 , వెల్దుర్తి లో 5 గ్రామాలతో మొత్తం 169 గ్రామాలు గుర్తించినట్లు అధికారిక లెక్కలు సంబంధిత అధికారులు అంచనా వేసినట్లు తెలుస్తుంది.

కర్నూల్ జిల్లాలో గల సిపిడబ్ల్యూ ఎస్ స్కీమ్ కింద 32, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 25 లలో గ్రామీణ నీటి సరఫరా పథకాలు పనిచేస్తున్నాయి. ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ సి పి డబ్ల్యూ ఎస్ క్రింద ఉన్న స్కీములు 32, అందులో ఆవా సిత గ్రామాలు 360, అంచనా విలువ 4010.14 ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. 2024 25 సంవత్సరానికి ఈ పథకం కింద కర్నూల్ 34 స్కీం లను చేపట్టడం అంచనా విలువ 5004.00 లక్షలు ప్రతిపాదనలు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పంపినట్లు తెలిపారు.

**జె.జె.ఎం కింద ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులు :** ప్రతి ఇంటికి కులాయి కలెక్షన్ పథకం కింద చేపట్టిన పనులు 1026, కాంట్రాక్టర్కు అప్పగించిన పనులు 468, అంచనా విలువ లక్షలలో 19872.85, పురోగతిలో ఉన్న పనులు 186, పూర్తయిన పనులు 206, మొదలు పెట్టని పనులు 76, టెండర్ ప్రక్రియలో ఉన్న పనులు 551, డ్రాప్ అయిన పనులు 7, గా ఉన్నాయి. ఇంటింటికి కులాయి కనెక్షన్ గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య వలయం చేపట్టిన పనులు జి ఒ 56 ప్రకారం గ్రామాలలోని మొత్తం ఇంటింటి కొళాయి కనెక్షన్ లు 345798, నవంబర్ ఐదు 2023 వరకు సాధించిన ప్రగతి213739, సాధించిన ప్రగతి శాతం 61.81 గా పరిగణించవచ్చు.

**గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య వలయం చేపట్టిన పనులు:** 2023-24 సం. లోని పనుల పురోగతి మరియు పూర్తి కాబడిన వివరములు ఎంపీ లాండ్స్ లోక్సభ నుంచి మంజూరు కాబడిన పనులు145, అంచనా విలువ లక్షల్లో 412.90 , పురోగతిలో ఉన్న పనులు ఒకటి, పూర్తయిన పనులు 144 గా పరిగణిం చవచ్చు. .సి.యమ్.డి. యప్ నిధుల కింద 240 పనులు మంజూరు కాబడినవి , వాటి అంచనా విలువ లక్షల్లో 498.51, పురోగతిలో ఉన్న పనులు 9, పూర్తయిన పనులు 231, గా ఉన్నాయి. గడపగడపకు మన ప్రభుత్వం నిధుల కింద 396 పనులు మంజూరు అయ్యాయి. జడ్పీ గ్రాంట్ కింద 47 పనులు మంజూరు కాగా అంచనా విలువ లక్షల్లో 138.00, పురోగతిలో ఉన్న పనులు 12, పూర్తయిన పనులు 26 ఉన్నట్లు తెలుస్తుంది.

**నంద్యాల జిల్లాలో:** గ్రామీణ నీటి సరఫగా మరియు పారిశుద్ధ్య విభాగం 2023-24 సంవత్సరానికి గాను ఎంపీ నిధుల ద్వారా 68 పనులకు 525.35 లక్షలు ఆమోదం లభించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందులో 44 పనులు పూర్తయినట్టు,12 పురోగతిలో ఉన్నట్లు, 8 పనులు ప్రారంభించవలసి ఉందని,4 పనులు టెండర్ దశలో ఉన్నాయని నంద్యాల గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య విభాగం అధికారులు చెప్పిన లెక్కలు కనిపిస్తుంది.

ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ ఆఫ్ సిపిడబ్ల్యూఎస్ స్కీముల ద్వారా 2023-2024 సంవత్సరమునకు 27 స్కీములను చేపట్టడం 3290.02 లక్షలకు పరిపాలన ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తుంది. అందులో 17 సీపీడబ్ల్యూఎస్ స్కీములు అగ్రిమెంట్ అయ్యాయి. సిపిడబ్ల్యు స్కీమ్ లో డిజైన్ చేసినటువంటి గ్రామాలకు సమర్థవంతంగా నీటి సరఫరా చేయుటంగాను 8379.00 లక్షల ప్రతిపాదనలు తయారు చేసినట్లు అధికారిక లెక్కలు వెలువరించారు. జల జీవన్ మిషన్ నిధులు. 2022-23 సంవత్సరమునకు జలజీవన్ మిషన్ నిధుల ద్వారా 544 పనుల కొరకు అంచనా విలువ 17747.60 లక్షలకు పరిపాలన ఆమోదం లభించింది. ఇందులో 152 పనులకు అగ్రిమెంట్ కావడం జరిగింది. ఈ పనులు పురోగతిలో ఉన్నాయి. వాటి విలువ దాదాపు 4240.20 లక్షలు అగ్రిమెంట్ కానీ 402 పనులకు అంచనా విలువ 13507.40 కమ్యూనిటీ కాంట్రిబ్యూషన్ కింద పనులు చేపట్టాల్సి ఉంది వీటికి గ్రామ కమిటీలు కూడా ఫార్మ్ అవడం జరిగింది.

**సీఎం డిఖిఫ్ నిధులు :** 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 180 పనులు అంచనా విలువ 522.44 లక్షలు పరిపాలన ఆమోదం లభించింది. వీటిలో 161 పనులు పూర్తి కావడం జరిగింది. 8 పనులు పురోగతిలో ఉన్నాయి. 11 పనులు ప్రారంభించవలసినది. పూర్తి అయిన పనులలో 80 పనులంగాను 136.44 లక్షలు విడుదల కావడం జరిగింది. 81 పనులకు నిధులు విడుదల కావాల్సి ఉంది. డి

**ఎంఎఫ్ నిధులు :** ఈ నిధుల నుండి 169 కొరకు అంచనా విలువ 3016.07 లక్షలు పరిపాలన ఆమోదం లభించింది. వీటిలో 105 పనులు పూర్తి కావడం జరిగింది. రెండు పనులు టెండర్ దేశంలో ఉన్నాయి. 23 పనులు పురోగతిలో ఉన్నాయి. 39 పనులు ప్రారంభించవలసి ఉంది.

**జడ్పీ జనరల్ ఫండ్స్ (12 శాతం ఆర్డబ్ల్యూఎస్) :** 2022 -23 సంవత్సరానికి గాను నంద్యాల జిల్లాకు జడ్పీ జనరల్ ఫండ్స్ 12% ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఈఎంఎఫ్ ద్వారా 58 పనులకు పరిపాలన ఆమోదం లభించింది. అందులో అంచనా విలువ 172.90 లక్షలు. వీటిలో 47 పనులు పూర్తి కావడం జరిగింది. 5పనులు పురోగతిలో ఉన్నాయి. 6 పనులు ప్రారంభించవలసింది.

**డోన్ వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోన్ వాటర్ గ్రిడ్ ద్వారా నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు మండలాలకు (బేతంచెర్ల, డోన్, ప్యాపిలి, వెల్దుర్తి, బనగానపల్లి మరియు పాణ్యం) సంబంధించిన 138 గ్రామాలకు 1,87,719 జనాభా మరియు అదనంగా యు ఎల్ బి ఎస్ 99013 జనాభాకు మంచినీటిని అందించటకు గాను 297.60 కోట్లకు పరిపాలన ఆమోదం లభించింది. ఇందులో 51 శాతం పనిని పూర్తి చేసినట్లు,ఈ పనికి గాను 11694.89 లక్షల నిధులు విడుదల కావడం జరిగినట్లు అధికారిక లెక్కలు ఉన్నాయి. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య విభాగం ఉమ్మడి కర్నూలు జిల్లాలో చేపట్టిన అనేక స్కీముల ద్వారా ప్రజలకు మంచినీరు అందించేందుకు చేపట్టిన కృషి ఫలిస్తుందా అనే సందేహాలు ఉన్నట్లు దాపురిస్తున్నాయి.

సూర్య బుధవారం 21 ఫిబ్రవరి 2024

# అందరూ టీమ్‌వర్క్‌గా పనిచేయాలి

**– కర్నూలు రేంజ్ డీఐజీ సి.హెచ్.విజయరావు**



మాట్లాడుతున్న కర్నూలు రేంజ్ డీఐజీ సి.హెచ్.విజయరావు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అందరూ టీమ్‌వర్క్గా పనిచేయాలని కర్నూలు రేంజ్ డీఐజీ సి.హెచ్.విజయరావు అన్నారు. మంగళవారం నగరంలోని పోలీసు కార్యాలయంలో సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను, జిల్లా పోలీసు పరేడ్ మైదానంను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ టీమ్ వర్క్‌గా పనిచేసి ఎన్నికలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్పందించాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం, డబ్బు, బార్డర్ చెక్‌పోస్టుల వద్ద అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందీ తనిఖీలు చేపట్టాలన్నారు. నేరాలను, రోడ్డు ప్రమాదాలను బాగా తగ్గించామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, డీఎస్పీలు విజయశేఖర్, శివనారాయణస్వామి, సీతరామ య్య, ట్రైనీ డీఎస్పీ భావన, సీఐలు పాల్గొన్నారు.

## సరైన నాయకుడు ఉంటే పరిశ్రమలు వస్తాయి: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** సరైన నాయకులు ఉంటేనే పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. నగరంలని పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ఓటు ప్రాధాన్యత–విద్యార్థుల భవిష్యత్తు అంశంపై ఆయన విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేస్తే కర్నూలు ప్రజలకు ఎలా మేలు జరుగుతుందో టీజీ భరత్ వివరించారు. ఒక పారిశ్రామికవేత్తగా కర్నూలుకు కంపెనీలు తెస్తానన్నారు. అర్హులకు సంక్షేమం, అందరికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రణాళిక ప్రకారం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పేదలకు ఎంతో ఉపయోగకరమైన అన్నా క్యాంటీన్లను మళ్లీ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సోమిశెట్టి నవీన్, అబ్బాస్, నంద్యాల నాగేంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీజీ భరత్

# చక్రస్నానంతో ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు



చక్రస్నానంలో పాల్గొన్న టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని సంకల్‌భాగ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు స్వామి వారి చక్రస్నానంతో వైభవంగా ముగిశాయి. ఈనెల 10వతేదీన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను రాజ్యసభ సభుయలు టీజీ వెంకటేష ధ్వజారోహణ చేసి ప్రారంభించారు. పదిరోజుల విశేష పూజా కార్యక్రమాల అనంతరం మంగళవారం స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల చక్రస్నానం కార్యక్రమంలో వైభవంగా ముగించారు. వేడుకల్లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామి వారికిప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి పవిత్ర తుంగభద్ర నదిలో చక్రస్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే స్వామివారి చక్రస్నానం జరుగుతుండగా ఆకాశంలో గరుడ పక్షి ప్రదక్షిణలు చేసి ప్రాంత విశిష్టతను మరోసారి చాటింది. బ్రహ్మోతవవాలు విజయవంతంగా ముగియడానికి సహకరించిన రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కుటుంబ సభ్యులతోపాటు ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు.



ప్రదక్షిణ చేస్తున్న గరుడ పక్షి

# సీఎంను సాగనంపేందుకు బటన్ నొక్కుతాం

**– జేఏసీ ఆధ్వర్యంలో కదం తొక్కిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు**
**– 600లమందితో నిరసన ర్యాలీ**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించని సీఎంను సాగనంపేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు ఎన్నికల్లో బటన్ నొక్కేందుకు సిద్ధంగా ఉన్నారని ఏపీ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ హృదయరాజు అన్నారు. మంగళవారం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంగళరెడ్డి అధ్యక్షతన 600మంది ఉద్యోగస్తులు నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రాజ్‌విహార్ మీదుగా మెడికల్ మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా హృదయరాజు మాట్లాడుతూ ఆర్థికపరమైన డిమాండ్లతోపాటు 100నెలల కరువు భత్య బకాయిలు, పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ రుణాలను వెంటనే చెల్లించాలని లేని పక్షంలో లక్షలాదిమంది ఉద్యోగస్తులు రాష్ట్ర రాజధానిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరిరెడ్డి, వెంగళరెడ్డిలు మాట్లాడుతూ 12వ పీఆర్సీ ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉద్యోగస్తులకు వెంటనే 30శాతం మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. 11వ పీఆర్సీ బకాయిలను వెంటనేచెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ కార్యదర్శి జవహర్ లాల్, నాయకులు కాశన్న, ఆర్టీసీ మద్దూరు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్, టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ల సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, ట్రెజరీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, వెటర్నరీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఇస్మాయిల్, గోకారి, సేవానాయక్, రామక్రిష్ణ, రామచంద్ర, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు నాగేశ్వరరావు, ఆర్అండ్‌బీ అధ్యక్షుడు రమణ, 14తాలూకాల జేఏసీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# ఇంఛార్జీ పాలనలో అస్తవ్యస్తంగా మారిన ఉత్తమ గ్రామ పంచాయతీ

- **రెగ్యులర్ కార్యదర్శి లేక గాడి తప్పిన పాలన ..**
- **ఏదో మొక్కుబడిగా విధులకు హాజరవుతున్న ఇంఛార్జీ కార్యదర్శి**
- **ఇంఛార్జీ పాలనలో గ్రామములో లోపించిన పారిశుధ్య పనులు**
- **సకాలంలో వెలగని వీధి దీపాలు**
- **పట్టణంలో తీవ్రమైన తాగునీటి సమస్య**
- **ఏ పని కావాలన్న మేజర్ గ్రామ పంచాయతీ చుట్టూ ప్రదీక్షణలు చేయాల్సిందే**
- **నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కార్యదర్శిని నియమించాలంటున్న పట్టణ ప్రజలు**




**వెల్దుర్తి,వెల్దుర్తి రూరల్ ,మేజర్‌న్యూస్ :** కర్నూల్ జిల్లా వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతిలో సుమారు 20వేలకుపైగా జనాభా, 12 వేలకు పైగా ఓటరులు, మూడు సచివాలయాలు ఉన్నారు. గతంలో ఈ పంచాయతి రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయతిగా ఎంపికై అన్నివర్గాల ప్రజల, అధికారుల మన్నలు పొందింది.అలాంటి ఈ మేజర్ గ్రామ పంచాయతి పరిస్థితి నేడుచెత్తగా,అధ్వాన్నంగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు.పస్తుతం ఈ ఉత్తమ పంచాయతి అన్ని రంగాలలో చెత్త పంచాయతిగా పేరు పొందుతుంది.దీనికి కారణం పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడమే అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు.మూడు సంవత్సరముల కాలంలో పంచాయతీలో ముగ్గరు కార్యదర్శులు మారడం విశేషం. వచ్చిన ఏ కార్యదర్శి కూడా పూర్తి స్థాయిలో పని చేయకపోవడం విడ్డూరం. పంచాయతీకి కార్యదర్శి లేనందున ప్రస్తుతం ఉన్న ఇంఛార్జీ కార్యదర్శి అడిగే వారు లేక ఏదో మొక్కుబడిగా విధులకు హాజరువుతున్నారు ..తప్ప పట్టణంలోకి పరిస్థితులను పట్టించుకోకపోవడం వల్ల జిల్లా ఎంతో పేరు గల ఈ ఉత్తమ పంచాయతి పాలన అంతా చిత్ర విచిత్రంగా తయారు అయిందని కొందరు తీవ్ర విమర్శలు చేయుచున్నారు.గ్రామ పంచాయతీ చెత్తగా మారుతున్న పట్టించుకొనే నాధుడే కరువైయ్యారు.

**ఇంఛార్జీ పాలనలో గ్రామములో లోపించిన పారిశ్యుధ్య పనులు :** ఈ ఇంఛార్జీ పాలనలో గ్రామములోని 15 వార్డులలో పారిశ్యుధ్య పనులు లోపించాయి. పట్టణంలోని ప్రధాన రహదారి అనగా తహసిల్దార్ కార్యాలయం నుండి పోలిస్ స్టేషన్ వరకు మరియు రైల్వే స్టేషన్ రోడ్ నుండి రామళ్లకోట బ్రిడ్జ వరకు మాత్రమే రోడ్ శుభ్రంగా వుంటుంది. ఇక మిగితా పట్టణంలో ఎక్కడ చూసిన చెత్త చెదారం, రోడ్ల పై దుమ్ము మట్టి ప్లాస్టిక్ కవర్లు,చెత్త పేపర్లు దర్శనం ఇస్తున్నాయి.ఇకకాలువలలో మురికి ఎక్కువఅయి దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గతంలో ఎన్నడు లేనంతగా పట్టణంలో పారిశ్యుధ్య పనులు చేయించడంలో ఇంఛార్జీ కార్యదర్శి పూర్తిగా విఫలం అయ్యాడని పట్టణ ప్రజలు విమర్శలు చేస్తున్నారు.

**15వార్డులలో సకాలం లో వెలగని వీధి దీపాలు :** పట్టణంలోని 15 వార్డులలో వీధి దీపాలు ఎప్పుడు వేస్తారో ..ఎప్పుడు ఆఫ్ చేస్తారో అంతుబట్టడం లేదని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. గతంలో వీధి దీపాలను సాయంత్రం 6 గంటలకు వేసి మళ్లి ఉదయం 6 గంటలకు ఆఫ్ చేసే వారని ఇప్పుడు పట్టణంలో కొన్ని వీధులలో నిత్యం వీధి దీపాలు వేలుగుతున్నాయని మరి కొన్ని వీధి దీపాలు వెలగడం లేదని ప్రజలు వాపోతున్నారు. కొన్ని కాలనీలలో వీధి దీపాలు చెడిపోయి రిపేర్ చేయడం లేదని, కొత్తవి వేయడం లేదని ఈ వీధి దీపాల నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం ప్రధాన రహదారులలో తప్ప పట్టణంలో చాల చోట్ల ఈ వీధి దీపాల సమస్య తీవ్రంగా వున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**ఇంఛార్జీ పాలనలో పట్టణంలో తీవ్రమైన తాగునీటి సమస్య-ముంచు కొస్తున్న వేసవి :** పట్టణంలో 15 వార్డులలో తాగునీటి సమస్య వున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలకు అవసరమైన తాగునీరు సరఫరా అయ్యేటట్లు చర్యలు తీసుకోవడం లో ఈ ఇంచార్జి కార్యదర్శి పూర్తీ వైఫల్యం చెందినట్లు పట్టణ ప్రజలు ముక్త కంఠంతో ఆరోపిస్తున్నారు.పట్టణం లో కొన్ని కాలనిలకు తప్ప చాల వార్డులలోని ప్రజలుకు తాగునీరు సరఫరా లో తీవ్రమైన జాప్యం జరుగుతునట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని వార్డకు 3 రోజులుకు 4 రోజులకు తాగునీరు సఫార అవుతునట్లు విశ్వసనీయ సమాచారం. ఇకా ప్రధానగా తాగునీరు నిల్వ చేసే వాటర్ ట్యాంక్ లో ఎన్ని రోజుల కిందట బ్లీచింగ్ పౌడర్‌తో క్లీన్ చేసిన దాఖలాలు లేవని బోర్ మోటార్ల నుండి డైరెక్ట్‌గా కొలయిలకు సఫార చేస్తునట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలుకు తాగునీటి సమస్య కలగా కుండ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**ఏ పని కావాలన్న జి.ఓ.లు చేత పట్టుకొని పంచాయతి చుట్టూ ప్రదీ క్షణలు చేయాలిసిందే :** ఇక ఆత్యంత ముక్యమైన విషయం ఏమంటే ప్రజలు, విద్యార్తులు ఎ పని కావాలన్న ఏ దృవీకరణ పత్రం పొందాలన్న చివరకు జనన,మరణ దృవీకరణపత్రం పొందాలన్న ఏ పని కావాలన్న పంచాయతి చుట్టూ కాళ్ళ చెప్పులు అరిగేల ప్రదిక్షణ చేయాల్సిందే అంటున్న ప్రజలు. ఇంత చిత్ర విచిత్రమైన పాలన గతంలో ఎన్నడు చూడలేదంటూ తమ అసహనాన్ని నిరసనను వ్యక్తం చేయుచున్నారు. ఈ ఉత్తమ పంచాయతి లో ఎలాంటి పని కావాలన్న ప్రభుత్వ ఉత్తర్వుల నకలు(జి.ఓ.లు) కాపీలు అడుగుతున్నారని ఇంత చిత్ర విచిత్రమైన పరిపాలన ఎన్నడు ఎదుర్కోలేదని చివరకు, సద్దులు కట్టుకొని పంచాయతి లో కూర్చున్న లాభం లేదని ఈ ఇంచార్జి కార్యదర్శి ఎప్పుడు విధులకు వస్తాడో ఎప్పుడు పోతాడో పెరుమాల్లకే ఎరుక అని పట్టణ ప్రజలు వాపోతున్నారు. సమయ పాలన పాటించకపోవడం ఉన్నతధికారుల పర్యవేక్షణ కొరవడటం వల్లే ఈ ఉత్తమ పంచాయతి అన్ని రంగాల్లో చెత్త పంచాయతి గా పేరు వస్తుంది పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రాన్ని ఆత్యంత సమీపంలో వున్నా ఈ మజర్ పంచాయతి ఇలా అన్ని రంగాల్లో విఫలం చెందడానికి ప్రధానం అధికారులే ముక్యమైన కారణం అని ఈ అధికారులు ఎదో అలా వచ్చి ఇలా పోతే మాకు నేల జీతం వస్తుంది ఏమైనా జరగని మకేందుకని విధులు నిర్వర్తిస్తుండం వల్లే ఈ పంచాయతి ఇలా చెత్త పంచాయతిగా మారుతుందని ప్రజలు విమర్శలు చేయుచున్నారు. ఇకనైన జిల్లా కల్లెక్టర్ ,సంబంధిత ఉన్నత అధికారులు గతంలో మాదిరిగా నిత్యం ప్రజలకు అందుబాటులో వుండే కార్యదర్శి లాగా.. ప్రభుత్వానికి ప్రజలకు సంధాన కర్తగా వుండి ప్రజలకు సేవ చేయాలనే ధృక్పదాన్ని కలిగిన అధికారిని పంచాయతి కార్యదర్శిగా నియమించాలని ప్రజలు కోరుతున్నారు.